రెండు నెలల్లో టెస్లా విక్రయాలు!

- గరిష్ఠ ధర రూ.2 కోట్లకు పైమాటే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: అమెరికాకు చెందిన ఈవీల సంస్థ టెస్లా భారత్‌లో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. వచ్చే రెండు నెలల్లో తన తొలి షోరూంను ముంబైలో లేదా నూఢిల్లీలో ప్రారంభించబోతున్నట్లు తెలుస్తున్నది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌తోపాటు న్యూఢిల్లీలోని ఏరోసిటీలో అవుట్‌లెట్‌ను తెరిచేయోచనలో సంస్థ ఉన్నది. 2022లో భారత్‌లో అడుగుపెట్టాలని చూసిన సంస్థ..భారత ప్రభుత్వం విధిస్తున్న సుంకాలపై బహిరంగంగానే విమర్శలు గుప్పించి వెనక్కితగ్గింది. మళ్లీ ఇప్పుడు ఇక్కడి మార్కెట్లో అడుగు పెట్టడానికి రెడీ అయింది. కంపెనీ ఎన్ని మాడళ్లు, ధర ఎంత అనేదానిపై స్పష్టం చేయకపోయినప్పటికీ.. అమెరికాలో ఆయా మాడళ్ల ధర ఆధారంగా ఇక్కడి ధరలను నిర్ణయించే అవకాశం ఉన్నది. ప్రారంభ ధర రూ.21 లక్షలు(25 వేల డాలర్లు) స్థాయిలో ఉంటుందని అంచనా. దీంతోపాటు టెస్లా సైబర్‌ట్రక్ రూ.50.70 లక్షలు, మాడల్ 2 రూ.45 లక్షలు, మాడల్ 3 రూ.60 లక్షలు, మాడల్ వై రూ.70 లక్షలు, మాడల్ ఎస్ రూ.1.50 కోట్లు, మాడల్ ఎక్స్ రూ.2 కోట్ల స్థాయిలో ఉంటుందని అంచనా.

సైయెంట్ సీఈవోగా సుకమల్ బెనర్జీ

హైదరాబాద్, ఫిబ్రవరి 19: హైదరాబాద్ కేంద్రస్థానంగా ఐటీ కార్యకలాపాలు అందిస్తున్న సైయెంట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సుకమల్ బెనర్జీ నియమితులయ్యారు. ఈ నియామకం బుధవారం నుంచి అమలులోకి వచ్చినట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఐదేండ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

బహిరంగ టెండరు ప్రకటన నం. DRM/WORKS/SC/05-12/2025/OT
తేదీ: 19-02-2025
PUB/0183

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు 19-03-2025న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

01: ఇ-టెండరు నం. 05_CO_SC_25_OT, **పని పేరు:** SW-1-24 నెలల కాలానికి SSE/Works/East/ SC సెక్షన్ పరిధిలో సికింద్రాబాద్ స్టేషన్ వద్ద సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆపరేషన్ మరియు నిర్వహణ. SW-2: 24 నెలల కాలానికి SSE/Works/HYB సెక్షన్ పరిధిలో హైదరాబాద్ స్టేషన్ వద్ద సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆపరేషన్ మరియు నిర్వహణ. **సుమారు టెండరు విలువ:** రూ. 60,21,661/- **బయానా:** రూ. 1,20,500/- **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **నిర్వహణ కాలము:** లేదు.

02: ఇ-టెండరు నం.06_BRS_SC_25_OT, **పనిపేరు:** SW-1:డ్రాయింగ్ CBS-0044 ప్రకారం KZJ-BZA సెక్షన్ మిగిలిన బ్రిడ్జ్ నెం.714 డౌన్ మరియు 665 అప్ మరియు డౌన్ మరియు DKJ-MUGR లైన్ యొక్క స్టీల్ ప్లేట్ గిర్డర్ బ్రిడ్జీల ఇన్‌సైడ్ పాత్‌వే మరియు బేరింగ్స్ తనిఖీ కొరకు ఇన్‌స్పెక్షన్ ప్లాట్‌ఫాం సరఫరా మరియు ఫ్యాబ్రికేటింగ్ మరియు అమర్చుట. SW-2: KZJ-BZA & MTMI-JPTN-VSNP బ్రాంచి లైన్ బేరింగ్స్‌ను తనిఖీ చేయుటకు సౌలభ్యం లేని పారాపేట్ వాల్ పైన నుండి రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌ల పియర్/ అబుట్‌మెంట్స్ పై వరకు ఇన్‌స్పెక్షన్ ల్యాడర్స్ మరియు బేరింగ్స్ తనిఖీ కొరకు Drg No. CBS0044 ప్రకారం క్రెడిల్ అరేంజిమెంట్‌తో ఇన్‌స్పెక్షన్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** రూ.4,71,45,645/- **బయానా:** రూ. 3,85,800/- **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

03: ఇ-టెండరు నం. 07_BRS_SC_25_OT, **పని పేరు:** KZJ-BPQ సెక్షన్‌లో కి.మీ. 265/15-264/14వద్ద 142 UD మరియు కి.మీ.319/ 33-92 వద్ద 66 UD కొరకు స్టీల్ బ్రిడ్జీల అలసట జీవితం కొరకు బ్రిడ్జీల ఇన్‌స్ట్రుమెంటేషన్ చేపట్టుట. గమనిక: ప్రస్తుత పని RDSO, IRBM ప్రకారం అలసట జీవిత కాలాన్నిఅంచనావేయుటకు ప్రత్యేక సాధనాల వినియోగం, సంభావ్య పద్ధతులు, ఇన్‌స్ట్రుమెంటేషన్ ద్వారా ఒత్తిళ్లు, వివరణాత్మక పరిశోధనలు మొదలైన వాటితో కూడిన అత్యంత సాంకేతిక నైపుణ్యం కలిగి ఉన్నదని గమనించాలి. **సుమారు టెండరు విలువ:** రూ.28,16, 000/- **బయానా:** రూ. 56,400/- **పూర్తి చేయు కాలం:** 06 నెలలు, **నిర్వహణ కాలము:** లేదు.

04: ఇ-టెండరు నం. 08_S_SC_25_ OT, **పని పేరు:** DKJ-MUGR సెక్షన్: BDCR-BDCR వద్ద రన్నింగ్ రూమ్‌కి అత్యవసర మరమ్మతులు. **సుమారు టెండరు విలువ:** రూ.34,93,632/- **బయానా:** రూ. 69,900/- **పూర్తి చేయు కాలం:** 06 నెలలు, **నిర్వహణ కాలము నెలలో:** 06.

05: ఇ-టెండరు నం. 09_N_SC_25_OT, **పని పేరు:** BPQ-DKJ & MAGH-GDCR సెక్షన్స్: Sr. DEN/North/SC అధికార పరిధిలో RDSO ద్వారా ఆమోదించబడిన H3-C డబుల్ ఎలక్ట్రోడ్ (టు ఎలక్ట్రోడ్ సిస్టమ్ CP బఫర్ 040 ఉపయోగించి (బఫర్‌లేయర్) & CP TOP 080 (హార్డ్ సర్ఫేసింగ్ లేయర్) ఉపయోగించి CMS క్రాసింగ్స్ మరియు స్విచేస్ ప్రతిపాదిత ఇన్ సిటు రీకండిషనింగ్. (1. రీకండిషనింగ్ పనిని నిర్వర్తించే వెల్డర్ IRS H 3 C క్లాస్ కొరకు RDSO ద్వారా ఆమోదించబడిన మ్యానుఫ్యాక్షరర్ నుండి సర్టిఫికేట్ కలిగి ఉండాలి. 2. పని నిర్వహణ కొరకు H 3 C క్లాస్ కొరకు RDSO మ్యానుఫ్యాక్యరర్ నుండి సర్టిఫికేట్ కలిగి ఉండాలి). **సుమారు టెండరు విలువ:** రూ. 16,28,871/- **బయానా:** రూ. 32,600/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 1 సంవత్సరం 50 GMT ఏది ముందు అయితే అది.

06: ఇ-టెండరు నం. 10_N_SC_25_OT, **పని పేరు:** BPQ-DKJ & MAGH-GDCR సెక్షన్స్: Sr. DEN/North/SC అధికార పరిధిలో RDSO యొక్క ట్రాన్స్‌లామాటిక్ రోబోటిక్ వెల్డర్ టెక్నాలజీని ఉపయోగించి CMS క్రాసింగ్స్ ప్రతిపాదిత ఇన్ సిటు రీకండిషనింగ్. **సుమారు టెండరు విలువ:** రూ. 53,92,744/- **బయానా:**రూ. 1,07,900/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, నిర్వహణ కాలము: 1 సంవత్సరం 50 GMT ఏది ముందుఅయితే అది.

07: ఇ-టెండరు నం. 11_NW_SC_25_OT, **పని పేరు:** PDPL-NZB సెక్షన్: కి.మీ.162 నుండి 164 వద్ద ARMU-NZB మధ్య కొత్త క్రాసింగ్ స్టేషన్‌కు సంబంధించి అడిషనల్ లూప్ లైన్స్ (ట్రాక్ పని) ప్రతిపాదిత లేయింగ్. **సుమారు టెండరు విలువ:** రూ.2,06,31,309/- **బయానా:** రూ. 2,53,200/- **పూర్తి చేయు కాలం:** 06 నెలలు, **నిర్వహణ కాలము:** 45 రోజులు.

08: ఇ-టెండరు నం. 12_S_SC_25_OT, **పని పేరు:** KZJ-KI, DKJ-MUGR & MTMI-JNPD సెక్షన్: Sr.DEN/South/SC సెక్షన్‌లో 0.38 కి.మీల మొత్తం పొడవు కొరకు TRR(P), 2.00 కి.మీల మొత్తం పొడవు కొరకు TSR(P), 9.388 కి.మీల మొత్తం పొడవు కొరకు కొత్త వైడర్ బేస్ స్లీపర్స్‌తో CTR(S), 4.424 కి.మీల మొత్తం పొడవు కొరకు కొత్త వైడర్ బేస్ స్లీపర్స్‌తో TSR(S), 103.338 కి.మీల మొత్తం పొడవు కొరకు TFR(S), 39.084 కి.మీల మొత్తం పొడవు కొరకు మెయిన్ లైన్స్‌పై BCMతో డీప్ స్క్రీనింగ్ ద్వారా TBR, 15 నెం.ల మొత్తం కొరకు P&Cపై BCMతో డీప్ స్క్రీనింగ్ ద్వారా TBR, 1.688 కి.మీ. మొత్తం పొడవు కొరకు లూప్‌లైన్స్‌పై మ్యానువల్/బిసిఎమ్ ద్వారా TBR, మొత్తం 58 నెం.ల కొరకు త్రూ టర్న్ అవుట్ రైల్ రెనివల్ (TWS, CS, CMSC, WCMSC), 30 సెట్స్ మొత్తం కొరకు TWSEJ మరియు మొత్తం 80 నెం.ల కొరకు GJ. **సుమారు టెండరు విలువ:** రూ.9,64,65,450.33/- **బయానా:** రూ. 6,32,400/- **పూర్తిచేయు కాలం:** 15నెలలు, **నిర్వహణ కాలము:** 45 రోజులు.

1) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యానువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2) బయానాను ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
3) ఏ కారణాలు తెలుపకుండా టెండరును రద్దుచేయు హక్కు రైల్వేకు కలదు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.

A0238 Sr.DEN/కో-ఆర్డినేషన్/సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి



బీమా-ఏఎస్‌బీఏ

ప్రీమియం చెల్లింపుల కోసం పాలసీదారులకు సరికొత్త సదుపాయం

పరిచయం చేసిన ఐఆర్డీఏఐ-వచ్చే నెల 1 నుంచి అందుబాటులోకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ.. పాలసీదారుల కోసం బీమా-ఏఎస్‌బీఏ (అప్లికేషన్స్ సపోర్టెడ్ బై బ్లాక్డ్ అమౌంట్) పేరిట ఓ సరికొత్త ప్రీమియంల చెల్లింపు విధానాన్ని పరిచయం చేసింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీమియం చెల్లింపు కోసం పాలసీదారులు తమ బ్యాంక్ ఖాతాల్లో సరిపడా నిధులను నిలుపుదల చేయడానికి ఇది దోహదపడుతుందని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ) తెలిపింది. జీవిత, ఆరోగ్య బీమా కోసం ప్రీమియం చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడమే దీని ఉద్దేశమని పేర్కొన్నది. కాగా, మార్చి 1 నుంచి బీమా-ఏఎస్‌బీఏ సౌకర్యం అందుబాటులోకి రానున్నది. దీన్ని అమలు చేయాలని బీమా సంస్థలకు ఐఆర్డీఏఐ తాజాగా స్పష్టం చేసింది. నిజానికి ఏఎస్‌బీఏ లేదా యూపీఐ ద్వారా ఖాతాల్లో నగదు నిలుపుదల సదుపాయాన్ని స్టాక్ మార్కెట్లలో రిటైల్ ఇన్వెస్టర్లు ఎప్పట్నుంచో విరివిగా వాడుతున్నారు.

ఇదీ సంగతి..

జీవిత బీమా లేదా ఆరోగ్య బీమా తీసుకోవాలనుకునేవారికి పాలసీ ఆమోద సమయంలో నగదు సమస్య రాకుండా, ప్రీమియం చెల్లింపులు ఆగిపోకుండా ఉండేందుకు ఈ బీమా-ఏఎస్‌బీఏ సౌకర్యం కలిసిరానున్నది. మనలో చాలామంది బీమా పాలసీలను కొనాలని నిర్ణయించుకొని, ఆ ప్రక్రియ మొదలుపెట్టాక.. మధ్యలో నగదు లేక వెనకడుగు వేస్తూంటారు. ఇలాంటివారు బీమా-ఏఎస్‌బీఏను ఎంచుకొంటే తప్పక బీమా రక్షణను పొందగలరని ఐఆర్డీఏఐ ఆశిస్తున్నది. దేశ ప్రజలందరికీ బీమా రక్షణ లభించాలన్న లక్ష్యంలో భాగంగానే దీన్ని తెచ్చారు. ఇక పాలసీదారుల బ్యాంక్ ఖాతాలో ఒకసారి బీమా ప్రీమియంకు సంబంధించిన నగదు ఆగితే.. పాలసీ జారీ అయ్యాకే సదరు బీమా సంస్థకు ఆ సొమ్ము బదిలీ అవుతుంది. కాబట్టి పాలసీదారుల నగదుకు పూర్తి భద్రత ఉన్నట్టే. యూపీఐ ద్వారా వన్-టైమ్ మ్యాండేట్ (ఓటీఎం) సహాయంతో తమ బ్యాంక్ ఖాతాల్లో కస్టమర్లు నిర్దిష్ట నగదును నిలుపుదల చేయవచ్చు. ఒకవేళ బీమా పాలసీ ప్రతిపాదన తిరస్కరణకు గురైతే ఈ నగదు తిరిగి ఖాతాదారునికి అందుబాటులోకి రాగలదు. అయితే అప్పటిదాకా ఆ సొమ్మును ఖాతాదారులు కూడా వాడుకోలేరు.

ఎలా పనిచేస్తుంది?

- బీమా కోసం దరఖాస్తు చేసుకొనే వ్యక్తిగత పాలసీదారులు ఫారంలో బీమా-ఏఎస్‌బీఏ సదుపాయాన్ని ఎంచుకోవాలి.
- బీమా సంస్థ తమ భాగస్వామి బ్యాంక్ ద్వారా బీమా ప్రీమియం సొమ్మును ఖాతాలోనే నిలుపుదల చేయాలని పాలసీదారుని బ్యాంక్‌కు విజ్ఞప్తి చేస్తుంది.
- పాలసీదారుని అంగీకారంతో బీమా ప్రీమియం చెల్లింపునకు సరిపడా నగదును ఖాతాలోనే బ్యాంక్ ఆపేస్తుంది. ఈ సమాచారాన్ని బీమా సంస్థకూ బ్యాంక్ తెలియజేస్తుంది.
- ఖాతాలో నిలిచిపోయిన నగదుకు వడ్డీ ఆదాయం కూడా ఉంటుంది. కానీ బీమా సంస్థ తుది నిర్ణయం వచ్చేదాకా దాన్ని కస్టమర్లు తీసుకోలేరు.
- కస్టమర్ పాలసీని బీమా సంస్థ ఆమోదిస్తే.. అప్పుడు సదరు కంపెనీ విజ్ఞప్తి మేరకు ఖాతా నుంచి ప్రీమియం సొమ్మును బ్యాంక్ బదిలీ చేస్తుంది.
- బీమా పాలసీ తిరస్కరణకు గురైతే ఖాతాలో నిలిపిన నగదు మొత్తాలు పూర్తిగా ఖాతాదారునికి అందుబాటులోకి వస్తాయి.
- 14 రోజుల్లోగా బీమా దరఖాస్తు ప్రక్రియ పూర్తికాకపోతే బ్యాంకులు ఖాతాలోని సొమ్మును అన్‌బ్లాక్ చేసేస్తాయి. అప్పుడు ఖాతాదారుడు దాన్ని తన ఇతర అవసరాలకు వాడుకోవచ్చు.

దేశీయ ఫార్మాకు కష్టకాలం!

ట్రంప్ 25 శాతం సుంకం విధించనుండటంతో ఎగుమతులపై ప్రభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: దేశీయ ఫార్మా రంగానికి కష్టకాలం మొదలైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఫార్మా సంస్థలపై పిడుగుపడినట్లు అయింది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే సెమికండక్టర్లు, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై 25 శాతం లేదా అంతకంటే ఎక్కువగా పన్ను వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికా జనరిక్ ఔషధ మార్కెట్‌పై ఆధారపడివున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. 2024లో భారత్ నుంచి అమెరికాకు 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 31 శాతంగా ఉన్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో అక్కడి మార్కెట్లో విక్రయించనున్న జనరిక్ ఔషధ ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉన్నది. దీంతో అమెరికన్లు దేశీయ జనరిక్ ఔషధాల కొనుగోలు తగ్గించి, అక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశాలుంటాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. యూఎస్‌లో వినియోగిస్తున్న జనరిక్ ఔషధాల్లో సగం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్నవే కావడం విశేషం. దీంతో ఏటా అమెరికా 408 బిలియన్ డాలర్ల ఆదా అవుతున్నది.

కంపెనీలపై ప్రతికూల ప్రభావం..

టారిఫ్‌ల దెబ్బతో సన్‌ఫార్మాస్యూటికల్స్, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, బయోకాన్ వంటి సంస్థలు భారీగా నష్టపోనున్నాయి. 2024లో సన్‌ఫార్మాకు వచ్చిన మొత్తం ఆదాయంలో అమెరికా నుంచి 32 శాతం సమకూరింది. ఈ టారిఫ్‌లపై కంపెనీ ఎండీ దిలీప్ సంఘ్వీ మాట్లాడుతూ..అదనపు సుంకాలు విధించడంతో సంస్థపై పడనున్న భారాన్ని వినియోగదారులపై మోపనున్నట్లు చెప్పారు. ఫార్మా ఉత్పత్తుల ధరలు పెంచకతప్పదని ఆయన సంకేతాలిచ్చారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ ఫార్మా సంస్థలతోపాటు కొనుగోలుదారులపై కూడా పడనున్నదన్నమాట. 100 దేశాలకు తన ఔషధాలను ఎగుమతి చేస్తున్న సంస్థకు వచ్చే మొత్తం ఆదాయంలో వీటి వాటా 72.7 శాతంగా ఉండటం విశేషం. అలాగే డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌కు వచ్చిన ఆదాయంలో 47 శాతం ఉత్తర అమెరికా నుంచి సమకూరుతున్నది. వీటిలో ఆంకాలజీ, ఇమ్యునాలజీ థెరపీకి సంబంధించిన జనరిక్ ఔషధాలు అత్యధికంగా అమ్ముడవుతున్నాయి. దేశంలో మూడో అతిపెద్ద ఔషధ సంస్థ సిప్లా ఆదాయంలో 30 శాతం ఉత్తర అమెరికా నుంచి సమకూరుతున్నది.



బుధవారం హైదరాబాద్‌లోని కాస్మోస్ సహకార బ్యాంక్ ఎంజీ రోడ్ శాఖ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ ఉమేష్ బెల్జే, డీజీఎం జితేంద్ర అంబార్కర్, ఏజీఎం ఏ సందీప, చీఫ్ మేనేజర్లు వీ గౌతమ్ రాయ్, నీ రమేశ్, బ్రాంచ్ మేనేజర్ వీ సంధ్యా కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ ఆల్‌టైమ్ హైకి బంగారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: దేశీయంగా బంగారం ధరలు మళ్లీ ఆల్‌టైమ్ హైకి చేరుకున్నాయి. బుధవారం ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి విలువ రూ.900 పుంజుకొని రూ.89,400లుగా నమోదైంది. తొలిసారి గత శుక్రవారం (ఫిబ్రవరి 14) ఇదే స్థాయికి ధరలు పెరిగిన విషయం తెలిసిందే. అయితే సోమవారం ఒక్కరోజే ఏకంగా రూ.1,200 పడిపోయింది. కానీ మంగళవారం రూ.300 పెరిగిన నేపథ్యంలో మళ్లీ రేటు రికార్డు గరిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడికి పెరిగిన డిమాండ్, భారతీయ విపణిలో హోల్‌సేల్, రిటైల్ నగల వ్యాపారుల కొనుగోళ్లు ధరల్ని పరుగులు పెట్టించాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇది లావుంటే హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ పుత్తడి రేటు రూ.700 ఎగబాకి రూ.87,650గా.. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.650 ఎగిసి రూ.80,350గా ఉన్నది. కాగా, ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తులం బంగారం ధర దేశీయ మార్కెట్‌లో రూ.10,010 పెరిగింది. జనవరి 1న రూ.79,390గానే ఉన్నది.

హైదరాబాద్-విజయవాడ మార్గంలో ఆర్టీసీ రాయితీ

- ఏసీ స్లీపర్, సూపర్ లగ్జరీలో 10%, రాజధాని ఏసీలో 8%

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రయాణించే వారికి ఆర్టీసీ ప్రత్యేక రాయితీ కల్పించినట్టు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఒక ప్రకటనలో తెలిపారు. లహరి-నాన్ ఏసీ స్లీపర్‌కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10%, రాజధాని ఏసీ బస్సుల్లో 8% రాయితీ ఇస్తున్నట్టు వెల్లడించారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం http://tgsrtcbus.in వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించారు.

హైదరాబాద్‌లో ఎన్ఐఏ సోదాలు

- బీహార్ నకిలీ కరెన్సీ కేసులో తనిఖీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : నిరుడు బీహార్‌లో స్వాధీనం చేసుకున్న నకిలీ నోట్లకు సంబంధించిన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) బుధవారం మూడు రాష్ట్రాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టింది. బీహార్‌లోని పాట్నా, భాగల్‌పూర్, భోజ్‌పూర్, మోతిహరితోపాటు జమ్మూ అండ్ కశ్మీర్‌లోని అనంతనాగ్, హైదరాబాద్‌లో నిందితులు, అనుమానితుల ఇండ్లల్లో తనిఖీలు చేసింది. సోదాల్లో రూ.1,49,400 నగదు, పెన్‌డ్రైవ్‌లు, మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, డిజిటల్ పరికరాలతోపాటు నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది.

వీరరాఘవరెడ్డిని విచారించిన పోలీసులు

మొయినాబాద్, ఫిబ్రవరి19: చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుడు వీరరాఘవరెడ్డిని రెండోరోజు బుధవారం మొయినాబాద్ పోలీసులు విచారించారు. సీఐ పవన్‌కుమార్‌రెడ్డి విచారిస్తుండగా రామరాజ్యం అనే వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎందుకు వచ్చిందో వివరించాడు. 2014-15 విద్యా సంవత్సరంలో తమ బిడ్డ రెండో తరగతి చదువుతున్న సమయంలో పాఠశాల యాజమాన్యం డిటెయిన్ చేశారని, జిల్లా విద్యా శాఖ పట్టించుకోకపోవడంతో 14 ఏండ్లలోపు పిల్లలను పై తరగతులకు డిటెయిన్ చేసే హక్కు లేదని సుప్రీంకోర్టులో రిట్ వేశానని చెప్పారు. అక్కడ కూడా న్యాయం జరగకపోవడంతో రామరాజ్యం స్థాపనతో వ్యవస్థలను ప్రశ్నించవచ్చని ఒకసాధువు చెప్పడంతో రామరాజ్య స్థాపన చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపాడు. అర్చకుడు రంగరాజన్‌ను వీరరాఘవరెడ్డి రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరగా ఆయన అంగీకరించక పోవడంతో తన సైనికులు దాడిచేశారని, దానికి చింతిస్తున్నానని పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు.

రంగరాజన్‌కు వైఎస్ జగన్ పరామర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తేతెలంగాణ) : ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌ను వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు. రంగరాజన్‌కు ఫోన్ చేసిన వైఎస్ జగన్..దాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన విలువలను పాటిస్తున్న రంగరాజన్‌పై దాడి బాధాకరమైన విషయమని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో జాతీయ రహదారిపై ర్యాలీ తీస్తున్న మహిళలు

గుమ్మడిదలలో జాతీయ రహదారిపై మోకాళ్లపై నిల్చుని..

ర్యాలీలు..అర్ధనగ్న ప్రదర్శనలు

డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఆందోళనలు

గుమ్మడిదల, ఫిబ్రవరి19: సంగారెడ్డి జిల్లా నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ అటవీ ప్రాంతంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. గుమ్మడిదలలో రైతు జేఏసీ అధ్యక్షుడు చిమ్ముల జైపాల్ రెడ్డి, మహిళా జేఏసీ అధ్యక్షురాలు మల్లమ్మ ఆధ్వర్యంలో బుధవారం జాతీయరహదారిపై భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం మోకాళ్లపై నిల్చుని అర్ధనగ్న ప్రదర్శన చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు అర్జున్‌గౌడ్, రాములుగౌడ్, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గుమ్మిడిదలలో 15వ రోజు రిలే నిరాహార దీక్షలో డంపింగ్ యార్డ్ రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల ప్రజలు ట్రాక్టర్లలో జాతీయరహదారి-765డీ మీదుగా నర్సాపూర్ చేరుకుని హైవేపై ధర్నా చేశారు. నర్సాపూర్‌లో ఆందోళనలో కుమ్మరి ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీనివాస్, ఫయాజ్ షరీఫ్, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, సురేశ్, రాజుగౌడ్, రాము, ఆంజనేయులు, రవి, మహేందర్, కొరివి సురేశ్, మాజీ సర్పంచ్ రవి, గ్రామ అధ్యక్షుడు మహేశ్, పోచయ్య, ఎడ్లకాడి సత్తయ్య, శివకుమార్ అనిల్, శాంతమ్మ, లక్ష్మి, భారతమ్మ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

మెదక్ డీసీసీ అధ్యక్షుడికి భారీ షాక్

- సొంత గ్రామ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

నర్సాపూర్, ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌కు స్వగ్రామంలో షాక్ తగిలింది. రెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కురుమ నవీన్, ఆంజనేయులు, పవన్, ప్రశాంత్, మనోహర్‌కు సునీతాలక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందిందని, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

థర్డ్ క్లాస్ ఫెలో..నిన్ను ఇక్కడ పెట్టిందెవరు?

- ఉద్యోగిపై టీటీడీ సభ్యుడి బూతు పురాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తేతెలంగాణ): తిరుమలలో టీటీడీ పాలకమండలి సభ్యుడు నరేశ్‌కుమార్ శ్రీవారి సన్నిధిలో టీటీడీ ఉద్యోగిపై బూతు పురాణంతో రెచ్చిపోయాడు. మహాద్వారం తలుపులు తీయనందుకు ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. స్థానికులు వివరాల ప్రకారం... వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ట